## అక్కడ ఐదు గ్యారంటీలకే దిక్కు లేదు

# ఇక్కడ ఆరింటిని అమలు చేస్తరా..?

- మన రాష్ట్రంలో కర్ణాటక నుంచి పెత్తనం చేసెటోళ్లు అవసరమా..?
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్
- నేను స్థానికుడిని.. ఆశీర్వదించండి: చొప్పదండి అభ్యర్థి సుంకె

మల్యాల, నవంబర్ 24: 'మన రాష్ట్రంలో కర్నాటక నాయకుల పెత్తనం అవసరమా..? ఎన్నికల ప్రచారంలో వారి హంగామా ఏంది..? అటు ఢిల్లీ గులాంలు.. ఇటు వీళ్లు.. అక్కడ ఐదు గ్యారెంటీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక చేతులెత్తేసినోళ్లు.. ఇక్కడ ఆరు గ్యారెంటీలు ఎలా అమలు చేస్తరో ఆలోచించాలి' అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం మల్యాలలో ఎమ్మెల్సీ ఎల్ రమణ, చొప్పదండి అభ్యర్థి సుంకె రవిశంకర్‌తో కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాలే లక్ష్యంగా ప్రత్యేక రాష్ట్రం కోసం ఆనాడు ఉద్యమ నాయకుడు సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భవించిందని చెప్పారు. 2006లో కేంద్ర, రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ తెలంగాణను ఇస్తామని చెప్పిందని, కానీ సోనియా రాష్ట్ర ప్రకటనను విస్మరించారన్నారు. మరోసారి 2009లో రాష్ట్రం ఇస్తున్నట్లు చిదంబరం ప్రకటించి, మళ్లీ విస్మరించారని గుర్తు చేశారు. ఇలా కాంగ్రెస్ హామీలు ఇచ్చినా స్వరాష్ట్ర ప్రకటనకు ఒప్పుకోలేదన్నారు. తర్వాత ఎందరో యువకుల ఆత్మబలిదానాల తర్వాత ఉద్యమం ఉవ్వెత్తిన ఎగిసిపడిందని, ఈ క్రమంలో దేశంలోని 28 రాజకీయ పార్టీల ప్రతినిధులతో సంప్రదింపులు జరిపి రాష్ట్ర ఏర్పాటుకు అనుకూలంగా లేఖ ఇప్పించిన తర్వాత ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైందని చెప్పారు. తెచ్చుకున్న తెలంగాణను సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఆదర్శంగా తీర్చిదిద్దుకున్నామన్నారు. అనేక రిజర్వాయర్ల నిర్మాణంతో సాగు అవసరాలు తీర్చుకున్నామని, విద్యుత్ ఉత్పాదన కేంద్రాలు ఏర్పాటు చేసి మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఎదిగామన్నారు. రాబోయే రోజుల్లో సైతం కారు గుర్తుకు ఓటేసి హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్‌ను, చొప్పదండి అభ్యర్థిగా రవిశంకర్‌ను గెలిపించాలని కోరారు. తెలంగాణ కేసీఆర్ పాలనలోనే సురక్షితమన్నారు. కపట నాటకాలు ఆడే కాంగ్రెస్ వాళ్లు కావాలా.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మెడలు వంచి స్వరాష్ట్రకాంక్షను నెరవేర్చి, ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దిన సీఎం కేసీఆర్ కావాలో.. ప్రజలే ఆలోచించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే రవిశంకర్ మాట్లాడుతూ, తాను స్థానికుడినని, స్థానిక సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని అన్నారు. మరోసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని, ప్రజలందరూ తమను అశీర్వదించాలన్నారు. కొండగట్టు అంజన్న ఆలయాన్ని తిరుమల తరహాలో మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. పదేళ్ల క్రితం ఉన్న తెలంగాణలోని పరిస్థితులకు, ప్రస్తుల పరిస్థితుల్లో ఎంతో మార్పు చెందడంతోపాటు సీఎం కేసీఆర్ నేతృత్వంలో గణనీయమైన అభివృద్ధి జరిగిందన్నారు. ఒకనాటి పరిస్థితి చూస్తే కరవు మండలాల ప్రకటనలో మల్యాల, కొడిమ్యాల, గంగాధర ముందంజలో ఉండేవని, కానీ చొప్పదండి నియోజకర్గ పరిధిలో నిర్మించిన ఎల్లంపల్లి నుంచి నారాయణపూర్ రిజర్వాయర్‌కు నీటి పంపింగ్, ఎస్సారెస్పీ పునర్జీవ పంప్‌హౌస్ నిర్మాణం, వరద కాలువకు తూములు నిర్మించి గొలుసుకట్టు చెరువులను నింపడం వల్ల కోనసీమలా మారిందన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కేసీఆర్‌కు అప్పగిద్దామా? ఢిల్లీ గులాంలైన బీజేపీ, కాంగ్రెస్‌కు అప్పగిద్దామా? ప్రజలే నిర్ణయించుకోవాలని అన్నారు. అనంతరం పలువురు బల్వంతాపూర్‌లో బీఆర్‌ఎస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, జడ్పీటీసీ కొండపలుకుల రామ్మోహన్‌రావు, ఎంపీపీ మిట్టపల్లి విమల, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ సుభాన్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్, సహకార సంఘాల అధ్యక్షులు ముత్యాల రాంలింగారెడ్డి, అయిల్నేని సాగర్‌రావు, బోయినపల్లి మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారంలో వినోద్‌కుమార్, సుంకె రవిశంకర్


మల్యాల: నూకపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు


మల్యాల: ఓగులాపూర్‌లో కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# సుంకెను గెలిపించండి

- చొప్పదండి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రవిశంకర్‌కు మద్దతుగా పార్టీ నాయకులు, కార్యకర్తల ప్రచారం


మల్యాల: సర్వాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు


చొప్పదండి, నవంబర్ 24: చొప్పదండి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ మాచర్ల సౌజన్య-వినయ్‌కుమార్ కోరారు. మండలంలోని భూపాలపట్నం గ్రామంలో శుక్రవారం ఆమె బీఆర్‌ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. అలాగే, చొప్పదండి పట్టణంలోని ఆరో వార్డులో కౌన్సిలర్ వడ్లూరి గంగరాజు ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఏలేటి లావణ్య, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పాకాల నారాయణ, దండె కృష్ణ, మాజీ ఎంపీటీసీ వడ్లూరి శోభన్ బాబు, వార్డు అధ్యక్షుడు వడ్లూరి వెంకటస్వామి, ఎస్సీ సెల్ పట్టణ ఉపాధ్యక్షుడు వడ్లూరి శ్రీనివాస్, కొత్తూరి అంజయ్య, చిలుముల కనకయ్య, మాచర్ల జయంత్, నితీశ్, చిల్ల ఆంజనేయులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి, (రామడుగు) నవంబర్ 24: మండలంలోని గుండి, దేశరాజుపల్లి గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవి శంకర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వంచ మహేందర్ రెడ్డి, పెగడ శ్రీనివాస్, ఎల్కపల్లి లచ్చయ్య, దొబ్బల మధు, గాండ్ల తిరుపతి, ఊరడి శ్రీకాంత్, గజ్జల రాకేశ్, జిల్లెల లక్ష్మణ్, జిల్లెల శ్రీనివాస్, శ్రీనివాస్, వేముల శంకర్, సామల జనార్దన్, ఆకుల జగన్, దొబ్బల ప్రభాకర్, పిట్టల నర్సయ్య, అవుదరి నర్సయ్య, గుండి ప్రవీణ్, ముంజాల ప్రవీణ్, పైండ్ల శంకర్, మహేశ్, హైమద్, వసీం, సోహైల్, ముజ్జు, పారునంది కొమురయ్య, మచ్చ శ్రీను, రంగు అశోక్ గౌడ్, ఎదుల్ల లక్ష్మణ్ పాల్గొన్నారు.

మల్యాల, నవంబర్ 24: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు చొప్పదండి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, జడ్పీటీసీ కొండపలుకుల రామ్మోహన్‌రావు, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ సుభాన్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్, ఆర్‌బీఎస్ అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, సహకార సంఘాల అధ్యక్షులు ముత్యాల రాంలింగారెడ్డి, అయిల్నేని సాగర్‌రావు, బోయినపల్లి మధుసూదన్‌రావు, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆసం శివకుమార్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

గంగాధర, నవంబర్ 24: మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో అంశాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే తెలంగాణ రాష్ట్రం మళ్లీ 20 ఏండ్లు వెనక్కి వెళ్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొడిమ్యాల, నవంబర్ 24: హిమ్మత్‌రావుపేట గ్రామంలో శుక్రవారం జడ్పీటీసీ పునుగోటి ప్రశాంతి, సర్పంచ్ పునుగోటి కృష్ణారావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. తిప్పాయిపల్లి, రామకిష్టాపూర్, నల్లగొండ గ్రామాల్లో సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ పొలు రాజేందర్, నాయకులు చీకట్ల మహేందర్, అకునూరి మల్లయ్య, భాషం పరశురాములు, ల్యాగల రాజేశం, దుబ్బాక శ్రీనివాస్, పర్లపల్లి సురేశ్ తదితరులున్నారు.


మల్యాల: మ్యాడంపల్లి గ్రామంలో..


కొడిమ్యాల: కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

## ఆశీర్వదించండి..

# అభివృద్ధి చేస్తా

- కేసీఆర్ పాలనలో గ్రామాల్లో ప్రగతి కాంతులు
- చొప్పదండి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- బోయినపల్లి మండలంలో ప్రచారం

బోయినపల్లి, నవంబర్ 24: ఈ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని చొప్పదండి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హామీ ఇచ్చారు. బోయినపల్లి మండలం మల్కాపూర్, తడగొండ, అనంతపల్లి, దుండ్రపలి, కోరెం, బూరుగుపల్లి గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ పాలనలో గ్రామాలు ప్రగతి పథంలో ముందుకు సాగుతున్నాయని, అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ బీజేపీ నాయకులు రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారని తెలిపారు. అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి రావాలని చూస్తున్నాయని చెప్పారు. ప్రజలు వారి ఎత్తుగడలను తిప్పి కొట్టాలని కోరారు. ఈ ఎన్నికల్లో వచ్చిన అభ్యర్థులు స్థానికులు కాదని, ఈ ప్రాంతంపై వారికి అవగాహన లేదని చెప్పారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకుల కుట్ర పూరిత మాటలు నమ్మి మోస పోవద్దని సూచించారు. మళ్లీ సీఎం కేసీఆర్‌కే పట్టం కడితేనే సంక్షేమ పథకాలు యథావిధిగా ఉంటాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవిశంకర్‌కు గ్రామాల్లో డప్పు చప్పుళ్లు, ఒగ్గు డోలు కళాకారులు, మహిళల మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు జోగినపల్లి రవీందర్‌రావు, జోగినపల్లి ప్రేమ్‌సాగర్‌రావు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ముదుగంటి సురేందర్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా బీఆర్‌ఎస్ నాయకుడు చెన్నాడి అమిత్‌కుమార్, ఎంపీపీ వేణుగోపాల్, జడ్పీటీసీ ఉమ, సెస్ డైరెక్టర్ సుధాకర్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ లచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ నాగయ్య, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కొండయ్య, సర్పంచులు నరేశ్, రమేశ్, సత్యనారాయణరెడ్డి, కరుణ, రాజ్యలక్ష్మి, లచ్చయ్య, ఎంపీటీసీలు మమత, వనజ, బీఆర్‌ఎస్ నాయకులు కార్యకర్తలున్నారు.

**300 మంది పార్టీలో చేరిక**

కొడిమ్యాల, నవంబర్ 24: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 300 మంది కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవి శంకర్ గంగాధరలోని పార్టీ కార్యాలయం వద్ద వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బీఆర్‌ఎస్ చేస్తున్న, అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి నాయకులు పార్టీలో చేరుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు, బీఆర్‌ఎస్ చొప్పదండి నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు ఎండీ సల్మాన్, సర్పంచ్ ఏగుర్ల తిరుపతి, మాజీ ఎంపీటీసీలు సురుగు శ్రీనివాస్, పులి శ్రీనివాస్ పాల్గొన్నారు.